'మెట్రో'.. మరింత ముందుకు

ఈనాడు, విశాఖపట్నం : విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును మొదటి దశలోనే భోగాపురం వరకు విస్తరించే అంశంపై కసరత్తు సాగుతోంది. తొలుత అనుకున్న కొమ్మాది నుంచి ఆనందపురం మీదుగా భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానించేలా ప్రతిపాదన కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు తెలిసింది. దీనికి ఆమోదం దక్కితే... తొలి దశ ప్రాజెక్టు 46.4 కి.మీ. నుంచి 71.7 కిలోమీటర్లకు పెరగనుంది.

తొలిదశలోనే 'భోగాపురం' వరకూ!

రూ.2,618 కోట్ల సమీకరణకు కసరత్తు

వీఎంఆర్‌డీఏకు అప్పగించింది. ఇందుకోసం వీఎంఆర్‌డీఏ దాదాపు రెండు వేల ఎకరాలు సమీకరించనుంది. ఆ పనులు వేగంగా సాగుతున్నాయి. సుమారు వెయ్యి ఎకరాలకుపైగా ఇప్పటికే రెవెన్యూ యంత్రాంగం సమీకరించింది. ఆ భూములు అభివృద్ధి చేసి విక్రయించి, నిధులను మెట్రో కోసం వెచ్చించనున్నారు. అలాగే మరికొన్ని వాణిజ్య తరహా విధానాలు అవలంబించనున్నారు.

రుణాలకు: మెట్రో రైలు ప్రాజెక్టు కోసం వీఎంఆర్‌డీఏ దాదాపు రూ.2,618 కోట్లు సమీకరించనుంది. భూములను తాకట్టు పెట్టి రుణాలు తీసుకునే ప్రతిపాదనపై ఆలోచన చేస్తున్నారు. తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే జాతీయ బ్యాంకులు, ఆర్థిక సంస్థలను అధికారులు సంప్రదిస్తున్నారు. ఏ బ్యాంకులు ఎంత కాలానికి ఎంత వడ్డీతో రుణాలు మంజూరు చేస్తాయన్న విషయాలను పరిశీలిస్తున్నారు.

ఆ గాలి వలన.. అంతా ఆందోళన!

ఈనాడు-విశాఖపట్నం: గత కొన్ని రోజులుగా విశాఖలో గాలి నాణ్యత ఆందోళన కలిగించే స్థాయిలో దారుణంగా ఉంటోంది. కాలుష్యంలో దిల్లీని మించి ఏకమ్యూ (గాలి నాణ్యత-ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) గణాంకాలు నమోదవ్వడం కలవరపెడుతోంది. ఇందుకు కొన్ని కారణాలు అధికారులు గుర్తించారు.

1 విశాఖ పోర్టు అథార్టీ (వీపీఏ), గంగవరం పోర్టులో కవర్‌షెడ్లను ఉపయోగించకుండా బహిరంగంగా బొగ్గు, ఇతర నిల్వలు ఉంచారు. టార్పాలిన్ పట్టాలు కప్పడం, స్ప్రింక్లర్లతో నీటిని చల్లే చర్యలు పూర్తిస్థాయిలో లేవు. కన్వేయర్ బెల్టులపై ముడిఖనిజం వెళ్తేఉప్పుడు దుమ్ము బయటకు రాకుండా ఏర్పాట్లు లేవు. విశాఖ పోర్టులో ఓ కంపెనీ కాలుష్య నియంత్రణ మండలి (వీపీసీబీ) అనుమతులేకుండా క్రషింగ్ యూనిట్ ఏర్పాటు చేసింది. బహిరంగంగా మాంగనీస్ ఓర్, బొగ్గు (గ్రేడింగ్ చేస్తుండటం ఇక్కడ కాలుష్యానికి కారణమవుతోంది. పోర్టులకు వచ్చి వెళ్లే లారీల్లో అధిక లోడు ఉండటం, టార్పాలిన్ కప్పకపోవడం వంటి కారణాలతో రోడ్లపైకి దుమ్ము భారీగా చేరుతోంది.

2 ఇటీవల వీలీనగర్-సబ్బవరం (గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు ఆరంభమయ్యాయి. రూ.964 కోట్లతో చేపట్టిన 12.66 కి.మీ. ఆరు వరుసల రహదారి పనుల్లో ఫ్లైయాష్ (బూడిద) కూడా వాడుతున్నారు. ఎన్హీపీసీ, హిందూజా నుంచి నిత్యం వందల సంఖ్యలో లారీలు బూడిద రవాణా చేస్తున్నాయి.

★ ఆ సమయంలో ఓవర్‌లోడుతో, టార్పాలిన్ పట్టాలు కప్పకుండా తీసుకురావడంతో రహదారులన్నీ బూడిద మయంగా మారుతున్నాయి. వలికింగా గాల్లోకి బూడిద రేణువులు లేచి కాలుష్యానికి కారణమవుతున్నాయి.

★ పారిశ్రామిక ప్రాంతంలో బహిరంగంగా జిప్సం నిల్వలు పేరుకుపోవడంతో ఆ రేణువులు గాలిలో కలిసి ప్రమాదకరంగా మారుతున్నాయి.

3 జీవీఎంసీ పరిధిలో శిథిలావస్థ భవనాలను నిబంధనలు పాటించకుండా కూలేస్తున్నందుకంతో దుమ్ము విపరీతంగా గాల్లోకి కలుస్తోంది. వర్షాలను ఎలాంటి పైకప్పు లేకుండా జీవీఎంసీ వాహనాల్లో తరలిస్తున్నారు. నగరంలోని రోడ్లపై చేరిన దుమ్ము వాహనాల చేగోనికి గాల్లో కలుస్తోంది. బహిరంగంగా చెత్తను కాల్చడం కూడా కాలుష్యానికి ఓ కారణంగా గుర్తించారు.

★ నగరంలో పడిపోతున్న వాయు నాణ్యత

★ కాలుష్యం పెరుగుదలకు కారణాలెన్నో

సైబర్ మోసాల నివారణపై అవగాహన

గోదప్రతుల ఆవిష్కరణలో కలెక్టర్ విజయకృష్ణన్, అధికారులు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సైబర్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో బుధవారం టీవీ కమర్షియల్ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల గోడప్రతులను అధికారులతో కలిసి ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 13 వరకు జరిగే వారోత్సవాల్లో భాగంగా పీటిపై ప్రజలకు అవగాహన కల్పించి మోసాల బారి నుంచి రక్షించాలన్నారు.

పనులు తక్కణమే పూర్తి చేయాలి: జిల్లాకు మంజూరు చేసిన అన్ని అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంపీడీఓలు, ఇంజినీరింగ్, వివిధ శాఖల అధికారులతో పీడియా కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ నిధులు మురిగిపోకుండా సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీధి కుక్కల సంతతి పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వయోజన విద్య కేంద్రాలకు వస్తున్న 91 వేల మందిని మార్చిలో జరిగే పరీక్షలకు హాజరై ఉత్తీర్ణులయ్యేలా చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు ఉచిత సౌరవిద్యుత్తు వినియోగించుకునేలా చేయాలన్నారు.

భూములు కబ్జా కాకుండా చర్యలు: రెవెన్యూశాఖకు సంబంధించిన అంశాలను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ విజయకృష్ణన్ ఆదేశించారు. తహసీల్దార్లతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్‌లో ఆమె మాట్లాడుతూ ప్రతి సోమవారం పీజీఆర్ఎస్, రెవెన్యూ క్లినిక్ ద్వారా వచ్చే అర్జీలపై మరుసటి రోజు క్షేత్రస్థాయిలో సందర్శించి పరిష్కరించాలన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు చేపట్టాలన్నారు. రెండో విడత రీసర్వే జరిగిన గ్రామాల్లో మళ్లీ క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎలాంటి తప్పులు రాకుండా పాసుపుస్తకాల ముద్రణకు పంపించాలన్నారు. పారదర్శకతకు సంబంధించి ఇంటి వద్దనే నిర్మిత గడువులోగా నూరుశాతం పంపిణీ చేపట్టాలన్నారు. డీఆర్వో సత్యనారాయణ, లీడ్ బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ, సర్వే ఏడీ గోపాలరావు, డీఎస్ఓ మూర్తి, ఏఓ విజయకుమార్ పాల్గొన్నారు.

సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలపై నిఘా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై నిఘా ఉంచాలని ఎస్పీ **తుహిన్‌సిన్హా** ఆదేశాలు జారీచేశారు. జిల్లాలోని పోలీస్‌స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలతో బుధవారం రాత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సైబర్ నేరాల బాధితులకు తక్షణ న్యాయం జరిగేలా చూడాలన్నారు. శివరాత్రి నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. పుణ్యక్షేత్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. 2025 ఏడాదికి సంబంధించి కొత్తగా అమలులోకి వచ్చిన చట్టాలపై అధికారుల పరిశీలనను సమీక్షించారు. మెడికో కేసులు పరిష్కరించిన పోలీసు సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు.

నాచు నాచు.. ఉపాధి బాగు

గ్రామీణభీమిలి, తగరపువలస, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి మత్స్య సమృద్ధి యోజనలో భాగంగా భీమిలి మండలం పెదమంగమారిపేట తీరంలో ఇటీవల ప్రారంభించిన సీఏడీ (సముద్ర నాచు పెంపకం) సాగు సత్ఫలితాలను ఇస్తోంది.

★ మంగమారిపేట గ్రామానికి చెందిన కొందరు మత్స్యకార మహిళలు సంవత్సరం ఏర్పడి గత ఏడాది నవంబరు 21న అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం నాచు సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుట్టారు. మత్స్యకార మహిళలకు సుస్థిర జీవనోపాధిని అందించేందుకు ప్రయత్నం తెచ్చిన ఈ ప్రాజెక్టుతో కొద్దిరోజుల వ్యవధిలోనే మంచి లాభాలు రావడంతో వారంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తీరం నుంచి సీఏడీను బయటకు తెస్తున్న మహిళలు

రెండు టన్నుల దిగుబడి: మంగమారిపేట తీరంలో దాదాపు రెండు టన్నుల దిగుబడి తొలిసారి వచ్చింది. తడిచిన సీఏడీను కిలో రూ.40 చొప్పున, ఎండబెట్టిన నాచును రూ.120 చొప్పున అమ్మారు. తద్వారా చక్కటి ఆదాయాన్ని పొందారు. ఈ సూత్రితో రెండోసారి కూడా 30 రాఫ్ట్‌లు సీఏడీను వేశారు. ఏడాదికి అయిదు సార్లు సాగు చేయనున్నారు. వీరిని ప్రోత్సహిస్తూ చిప్పాడ దిడీస్ పార్మా కంపెనీ రూ.6 లక్షలను సీఏస్సార్ కింద అందించింది. ఈ మొత్తంతో సీఏడీ, రాఫ్టులను సమకూర్చుకున్నారు. మత్స్యకార మహిళలను సూత్రిగా తీసుకుని ఓ సర్వరుంద సంస్థ, ఓ విశ్వవిద్యాలయం ఈ తీరంలో పదేసి రాఫ్టులతో సీఏడీను సాగు చేస్తున్నాయి.

సీ వీడ్ అంటే..: సీవీడ్ సముద్రపు వాతావరణంలో పెరిగే ఓ రకమైన నాచు మొక్క. ప్రధానంగా ఎరువు, ఆకుపచ్చ, గోధుమ రంగుల్లో ఉంటాయి.

మరింత మందికి అవకాశం: మంగమారిపేట తీరంలో మహిళలు సాగు చేస్తున్న సీవీడ్ మంచి ఫలితాన్ని ఇచ్చింది. ఈ సూత్రితో మరింత మందికి అవగాహన కల్పించి ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకుంటాం. మార్కెటింగ్ సదుపాయాలను కల్పిస్తున్నాం. – **డా.కృష్ణ, పీఎం మత్స్య సమృద్ధి యోజన విశాఖ జిల్లా అధికారి**

సీవీడ్ హబ్‌గా తీరం..: సీవీడ్‌ను ఎరువులు, ఔషధాలు, తినుబండారాలు, సౌందర్య ఉత్పత్తుల్లోనూ ఉపయోగిస్తున్నారు. వీటికి జపాన్, తైవాన్, ఇండోనేషియాలో డిమాండు ఎక్కువ. మంగమారి పేట, పరిసర తీర ప్రాంతాలను సీవీడ్ హబ్‌గా తీర్చాలిదుష్టతం.

సీవీడ్‌తో అతివలకు ఆదాయం

– **డా.లక్ష్మణరావు, మత్స్యశాఖ విశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్**

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రాటెజిక్ అసెట్స్ రికవరీ బ్రాంచ్, పరిపాలన కార్యాలయం ప్రాంగణం, బాలాజీ నగర్, నిరిపర్రు, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జె. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378,

ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కోరకు : 9666909050

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడిన (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 (సవరణ సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకోవడము దిగువ తెలిపిన తనఖాఆస్తుల అస్తిత్వపై ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "As is where is" మరియు "whatever there is" అనే పద్ధతిలో అనే పద్ధతిలో స్థిరాస్తులు విక్రయించబడుతుంది కాబట్టి ఆసక్తిగల వారు తమ సొంత విచారణ చేసుకోవడమే కాకుండా ఇతర సమాచారం కొరకు దిగువ తెలుపబడిన వివరాలను సంప్రదించగలరు.

ఋణగ్రహీత : శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, డి. నెం.30-82-1/29, ఫ్లాట్ నెం.29 పార్ట్, టి.ఎన్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, పద్మపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, డి.నెం.2-38/1, రామాలయం వీధి, కొమ్మాది, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, భర్త : శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, డి.నెం.30-83-20, కతిక రోడ్డు, ఆర్‌సీఆర్ కాలనీ, పద్మపూడి, విశాఖపట్నం - 530046. శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, తండ్రి : అప్పన్న, డి. నెం.30-82-1/29, ఫ్లాట్ నెం.29 పార్ట్, టి.ఎన్.నెం.60/2, రోడ్డు నెం.3, వార్డు నెం.53, జోన్ 5, తిరుమల నగర్, పద్మపూడి, గాజువాక, విశాఖపట్నం - 530044. వేరొక చిరునామా: శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, తండ్రి: అప్పన్న, డి.నెం.2-38/1, రామాలయం వీధి, కొమ్మాది, కె.కోటపాడు - 531034. వేరొక చిరునామా: శ్రీ సిరిపెల్లెట్టి సోమరాజు, తండ్రి: అప్పన్న, డి.నెం.30-83-20, కతిక రోడ్డు, ఆర్‌సీఆర్ కాలనీ, పద్మపూడి, విశాఖపట్నం - 530046. దీనూంద్ నోటీసు తేదీ: 05-04-2024 దినాంద్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేదీ.04.04.2024 నాటికి రూ.43,98,296/- + తేదీ.05.04.2024 నుండి పెట్టే మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేదీ.06-02-2026 నాటికి రూ.52,57,011.49 పై + తేదీ.07.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత)

పెద్దమొత్తం ఆస్తుల వివరములు:

పెదగంట్యాడ ఎన్.ఆర్.ఓ వద్ద రిజిస్టరు కాబడిన తేదీ.21.11.2012 నాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.2618/2012 ప్రకారం శ్రీమతి సిరిపెల్లెట్టి లక్ష్మి దేవి, భర్త : సిరిపెల్లెట్టి సోమరాజు గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి: విశాఖపట్నం, పెద గంట్యాడ నగర్-రిజిస్ట్రార్ ఆఫీస్, జివిఎంసి పరిధి, పద్మపూడి గ్రామం, తిరుమల నగర్, రోడ్ నెం.3 వద్ద, సర్వే నెం.60/2 లోని ప్లాట్ నెం.29 పార్ట్ (అప్రూవ్డ్ వుడా లే అవుట్ బిఎంసి నెం.36/92, ఎలిసి నెం.23/96)తో కూడిన మొత్తం 267 చదరపు వస్త్రీస్‌లో ఉత్తరం వైపు 133.33 చదరపు అడుగుల స్థలం అందు దోర్ నెం.30-82-1/29తో గల ఆరేసిన భవనం దూరపు అన్ని హద్దులు : భూమి : ఎస్.ఎం. ప్రసాద్ గారి భవనం, దక్షిణం : ఖాళ్ళ అనంతరావు గారిది చెందిన ఆస్తి, పడమర : 33 అంగల వెడల్పు రోడ్డు, ఉత్తరం : 40 అంగల వెడల్పు రోడ్డు. తూర్పు వైపు: 30 అంగల లేదా 9.14 మీటలు, దక్షిణం వైపు : 40 అంగల లేదా 12.19 మీటలు, పడమర వైపు: 30 అంగల లేదా 9.14 మీటలు, ఉత్తరం వైపు : 40 అంగల లేదా 12.19 మీటలు.

రిజర్వు ధర : రూ.1,10,04,000/- ధరావతు : రూ.11,00,400/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

గమనిక : ఋణగ్రహీత ఎన్.ఎం. నెం.251/2025 దీఅరేటి, విశాఖపట్నంలో దాఖలు చేసినారు. కాగ్, స్టే లేదు.

ఇ-వేలం తేదీ : 16-03-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేదీ:12-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవరించబడిన నియమ నిబంధనలు తదితరములు మరియు ఆస్తి వివరములు www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పొందుపరచబడినవి మరియు ఇతర వివరములు మెయిల్ పంపి గురించి సర్వీస్ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & లోక్ డౌన్ హెల్ప్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు పర్చిన్ చెల్లించి స్థిరాస్తి మ్యూటేషన్ చెయించుకొనుట, ఇతర పన్నులు మరియు పట్టాదారుపన్నులన్ స్థిరాస్తి పన్నులు, వీటిపై, ఎన్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు ఎగిరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం మరియు సెక్యూరిటీలను PSB Alliance సంస్థ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం పెండ్‌పెండింగ్ తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "లాగిన్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో జాప్యం జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్ బిడ్డ్ సమయంలో ఇబ్బందులను చవిచూడకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సెప్టెంబరు తేదీగా జమ చేసుకోవాలని సూచించడమైనది.

గమనిక -2 : అదనపు షరతు పత్రం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకపు విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో వర్తించు మెత్తమైన TDS @ 1% వర్తిస్తుంది. కావున సవరించిన నిబంధనలు గురించి సెల్లర్ స్టిప్లేటర్స్ లేదా అమ్మకం చేసే ఎక్కువకి బిడ్డర్ 1% TDS ను తగ్గించుకొని మిగిలిన మొత్తం మాత్రమే అమ్మకపు ఒప్పందం మొత్తం కింద చెల్లించవలెను. ఇట్టి TDS మొత్తం ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 26AS కింద ఆదాయపు పన్ను డిపార్టుమెంట్ యొక్క పోర్టల్ నెం. 16-బి కింద జనరేటయినట్లయిన మరియు సరియ ఒప్పిదంలో TDS సర్టిఫికేట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను. (వర్తించిన భారీ కారణం కేసులు స్థిరాస్తి మార్కెట్ వర్తించును)

తేదీ:07-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జీవితాన్ని మార్చేది విద్యే!

భోజనం రుచి చూస్తున్న దీఅజీ ఆప్రాంతనాయుడు

ఎలమంచిలి, రాంబిల్లి, న్యూస్‌టుడే: జీవితాన్ని మార్చేది విద్య మాత్రమే నని దీఅజీ గిడ్డి ఆప్రాంతపు నాయుడు అన్నారు. బుధవారం ఆయన ఎలమంచిలి స్టేషన్‌రోడ్డు సోమలింగ పాలెం, రాంబిల్లి మండలం దిమిలి పాఠశాలను బుధవారం సందర్శించారు. పదిలో మంచి మార్కులు సాధనకు చక్కని ప్రణాళిక రూపొందించుకోవాలని కోరారు. ప్రతిరోజు కనీసం 6 నుంచి 8 గంటలపాటు చదవాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. ప్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు వస్తాయన్నారు. ఉపాధ్యాయులతో సమావేశమై పదివిద్యార్థులు శతశాతం ఉత్తీర్ణత సాధించేలా దృష్టి పెట్టాలని ఆదేశించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. జిల్లా ఉప విద్యాశాఖ అధికారి పి.ఆప్రాంతపు, ఎంఈఓ సూర్య ప్రకాశరావు, వై.వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం శాస్త్రి పాల్గొన్నారు.

విజయవంతంగా కంటి శస్త్రచికిత్సలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: బ్రాందిక్ ఆధ్వర్యంలో జరిగిన ఉచిత కంటి శస్త్రచికిత్సలు విజయవంతమయ్యాయి. 45 మంది రోగులకు శంకర్ ఫౌండేషన్ ఆసుపత్రిలో ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించి వీరిని బుధవారం బ్రాందిక్‌కు తీసుకొచ్చారు. ఆనంతరం ఉచితంగా మందులు అందించి వీరిని కుటుంబ సభ్యులకు అప్పగించారు. బ్రాందిక్ భారతీయ జాగర్వోమి దొరస్వామి చొరవతో కంటిచూపు పొందామని రోగులు సంతోషం వ్యక్తం చేశారు.

శస్త్రచికిత్సలు చేయించుకున్న రోగులు

ఘంటసాల పాటల పోటీల విజేతలు వీరే



పాటల పోటీల్లో విజేతలతో నిర్వాహకులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి వేల్పులవీధిలోని జీవీఎంసీ పాఠశాలలో బుధవారం మంటూనాల వర్గంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పాటల పోటీల విజేతలకు ఎస్ఎం పి. రామలింగమ్మ బహుమతులు అందజేశారు. సిద్ధార్థ సొసైటీ సర్వీస్, కల్చరల్ ఆసోసియేషన్ ఆధ్వర్యంగ బల్లా నాగభూషణం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో ఎస్.చార్లీక్ మొదటి బహుమతి అందుకున్నారు. బి.శ్యామ్, ఎం.కుషిత ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. జి.మృదులు, డి.జయశ్రీ ప్రోత్సాహక బహుమతులు పొందారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జి.రామాంజనేయులు, నిర్వాహకులు వినకోట సీలేష్ గుప్తా, రొబ్బి మల్లేశ్వర రావు, వెంకటరమణమూర్తి, సోమరాజు, అప్పారావు పాల్గొన్నారు.

సామాజిక సేవలోకి అదనపు డీజీపీ

సృష్టించిన పదవీ విరమణ దేవస్సు కీల్లాడ సత్యనారాయణ



సర్వీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఉత్తరప్రదేశ్ అదనపు డీజీపీగా ఉన్న కీల్లాడ సత్యనారాయణ ఈనెల 15న సర్వస్వంత పదవీ విరమణ (వీఆర్ఎస్) తీసుకుపోవున్నారు. పదవీ విరమణ తరువాత ఆంధ్రప్రదేశ్‌లో విద్యార్థులో మాతృభాష పట్ల ఆసక్తి, సృజనాత్మకత పెంచడం, ఆన్‌లైన్ ద్వారా పోటీ పరీక్షలకు శిక్షణ ఇవ్వడం తదితర కార్యక్రమాలను నిర్వహించాలన్నది తన అభిమతమని పేర్కొన్నారు. కోటవురట్ల మండలం పాములవాక గ్రామానికి చెందిన సత్యనారాయణ 1998బ్యాచ్ ఐపీఎస్ అధికారి. ప్రస్తుతం ఉత్తరప్రదేశ్‌లో అదనపు డీజీపీ హోదాలో ఉన్నారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలో 28 ఏళ్లపాటు సేవలు అందించారు. 2025లో రాష్ట్రపతి నుంచి విశిష్ట సేవా పురస్కారంతో పాటు మూడుసార్లు రాష్ట్రపతి చేతులమీదుగా పోలీసు మెడల్స్ అందుకున్నారు. కవిగా, సామాజిక సేవకుడుగా, ఉపన్యాసకుడిగా సామాజిక వైతన్యం కలిగించారు. ఎనిమిది పుస్తకాలను రచించారు.

అభిరామ్‌కు ఆపన్నహస్తం

'ఈనాడు' కథనంతో సాయం అందించేందుకు ముందుకొస్తున్న దాతలు

చింతపల్లి, న్యూస్‌టుడే: అయిన వారు దూరమై.. గుండెబరువై సాయం కోసం ఆర్తిగా ఎదురు చూస్తున్న అభిరామ్‌కు తామున్నామంటూ పలువురు ఆపన్నహస్తం అందించేందుకు ముందుకు వస్తున్నారు.జి.మాడుగుల మండలం గెమ్మెలి గ్రామానికి చెందిన పన్నెండేళ్ల వన్ను అభిరామ్ దయనీయ పరిస్థితిపై బుధవారం 'ఈనాడు'లో 'కన్నీళ్లకే కన్నీరొచ్చే కష్టం నీది చిన్నా' శీర్షికన కథనం ప్రచురితం అయ్యింది. అమ్మనాన్నా దూరమై, ఆలనాపాలనా చూసే నానమ్మ కన్ను మూయడంతో కొండంత కష్టంలో ఉన్న అభిరామ్‌ను పామకాటేయడంతో ఆసుపత్రి పాలయ్యాడు. ✦ అభిరామ్ పరిస్థితిని పత్రికలో చూసిన సన్‌రాయిట్ వ్యవసాస్థపకులు సూరెడ్డి అప్పలనాయుడు బుధవారం నర్సీపట్నం ఆసుపత్రికి వెళ్లి బాధితి చిన్నారిని పరామర్శించారు. చిన్నారి చదువుకు తన వంతు సాయం అందించేందుకు ముందుకు వచ్చారు. కొయ్యూరుకు చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ప్రతినిధులు మల్లేష్, సజ్జుబాల కిరణ్ ఆసుపత్రికి వెళ్లి అభిరామ్‌ను పరామర్శించి తాత్కాలికంగా రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. హైదరాబాద్‌కు చెందిన ప్రత్యాత ఇంజినీరు రామకృష్ణ ఉప్పలోని ఆపిసాయిదత్త ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనాథాశ్రమంలో అభిరామ్‌ను చేర్పించేందుకు సిద్ధంగా ఉన్నానని భరోసా ఇచ్చారు.



అభిరామ్‌కు సాయం అందిస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ ప్రతినిధి టి.మల్లేష్

సార్వత్రిక సమ్మెకు బ్యాంకు ఉద్యోగుల మద్దతు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు అనుగుణంగా గురువారం చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెకు బ్యాంకు ఉద్యోగులు మద్దతు తెలుపుతున్నారని యూనియన్ బ్యాంకు జాయింట్ కార్యదర్శి కాండ్రేగుల హరిప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బ్యాంకు ఉద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొంటారని నారు. విదులకు దూరంగా ఉండి సమ్మె చేస్తారని భాగ్యదారులు, ప్రజలు సహకరించాలన్నారు.

జాతీయ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: నిజి షోటోకాన్ జాతీయ కరాటే పోటీల్లో అచ్యుతాపురం శ్రీభవానీ విద్యానికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపించారు. ఈనెల 9, 10 తేదీల్లో విశాఖలో జరిగిన ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో 28 మంది విద్యార్థులు బహుమతులు సొంతం చేసుకున్నారు. వీరిలో ఎనిమిది మంది బంగారు పతకాలు, 12 మంది రజత, మరో ఎనిమిది మంది కాంస్య పతకాలు పొందారు. ఈ విద్యార్థులను పాఠశాల వ్యవస్థాపకులు హుండ్రపు మూర్తి ప్రసాద్, కరస్పాండెంట్ సంతోష్, డైరెక్టర్ శ్రీలత అభినందించారు.

పతకాలు పొందిన విద్యార్థులతో మూర్తి ప్రసాద్

తోడుగా వచ్చి.. ప్రాణాలు తీసే..!

అనందపురం, న్యూస్‌టుడే: కొన్నాళ్ల నుంచి సహజీవనం సాగిస్తున్న ఇద్దరి మధ్య గొడవలు రావడంతో, పరుషుడిని మహిళ దారుణంగా హత్య చేసిన ఘటన ఆనందపురం శివారు పందుల పారంలో చోటు చేసుకుంది. బుధవారం పోల